# గువ్వాగోరింకతో...

## కెయల్వీజీ గురుప్రకాష్

నగరం నగరమంతా కర్ఫ్యూ ముసుగులో మునగదీసుకుంది.

వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. ఎటు చూసిన స్మశాన స్తబ్దత.

ఖాకీరంగు కారుచీకటిలో రాత్రులంతా మంచులా కరిగిపోతున్నాయి. చలిలో నగరం బిగదీసుకుపోతోంది. షికార్లు చేస్తున్న పుకార్లతో నగరమంతా ఏడారులయ్యాయి. ప్రజల జీవనం స్తంభించిపోయింది.

అసహనంగా చదువుతున్న మయూరి వీక్లీని పక్కనపడేసి కిచెన్‌వైపు వెళ్ళింది విరజ.

ఆమె నడుస్తుంటే శృతిలయలు మిళితమై సరిగమలు పలికిస్తున్నట్టుగా వుంది. ఆమె తనువునిండా నిర్లిప్తత... నిరాసక్తత... నిస్సహాయత చోటు చేసుకున్నాయి. ఏంచేయాలో తెలియని అయోమయస్థితి. వీక్లీని యిప్పటికే దాదాపు పాతికసార్లయినా తిరగేసి వుంటుంది.

అసురసంధ్య ఆసన్నమవుతోంది.

'కిచెన్'లోంచి ఓ కాఫీ కప్పును తెచ్చుకుని మళ్ళీ బెడ్‌పై కూర్చుంది. కాఫీని మన్నితంగా 'సిప్' చేస్తూ రేడియోను 'ఆన్' చేసింది. ప్రాంతీయ వార్తలు వస్తున్నాయి.

"నగరమంతా వాతావరణం ప్రశాంతంగానే వుంది. అయితే ముందు జాగ్రత్త చర్యగా కర్ఫ్యూను మరో ఇరవై నాలుగు గంటలు పొడిగిస్తున్నట్టుగా నగర పోలీస్ కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు."

కోపంగా రేడియోను కట్టేసింది.

"ఛీ... ఛీ... లేనిపోని గొడవలు... అర్థంపర్థం లేని అరాచకీయాలు... కర్ఫ్యూలు... బంద్‌లు... వీరిదేంపోతోంది... ప్రజలు ఎంత యిబ్బందులకు గురికావలసి వస్తుందోనని యిసుమంతైనా ఆలోచించరే...!" తమకంలో అనుకుంది విరజ.

ఆమె అలా అనుకోడానికి అసహనంగా ఫీల్ కావడానికి కారణం లేకపోలేదు.

'విరజ' భర్త 'విశ్వాస్' ఏదో ఆఫీసు పనిమీద వైజాగ్‌వెళ్ళి మూడు రోజులవుతోంది.

భర్తను వదిలి తను యిన్నిరోజులు ఏనాడు వుండలేదు. పైగా పెళ్ళయి పట్టుమని పదిమాసాలయినా కాలేదు. నూతన దాంపత్య జీవితం. తనువులో కోర్కెల తృష్ణ.

ఒంటరిగా వున్నానన్న భయంతోనో అదికాని నాడు ఒంట్లోని విరహవేదనతోనో ఆమె అదోలా వుం ది. అనుకోకుండా తనకు ఓ రాత్రి జరిగిన సంఘటన తాలూకు జ్ఞాపకాలు లీలగా స్మృతి పథంలో మెదిలాయి.

"ఏయ్... విరూ! అవును నేను ఓ గంట లేట్‌గా వస్తే యింత చిరుబురులాడతావ్. ఏదైనా క్యాంపుకు మూడు రోజులలా వెళితే ఏం చేస్తావ్...!" విశ్వాస్ ప్రశ్న.

"గంగలో దూకి చస్తా...!" చిరుకోపంతో విరజ.

"ఛ...! ఏం మాటలవి కాస్త ఆఫీస్‌లో పెండింగ్ ఫైల్స్‌ను రీ—టేక్ చేశా అందుకే...!"

"ఆ...ఆ... చెప్పడానికేం సవాలక్ష కాకమ్మ కబుర్లు చెబుతారు. ఒంటరిగా నేనెంత బోర్‌గా ఫీలవుతానో మీకేం తెలుసు...!"

"అందుకే స్వీటీ... నీకో తోడు కోసం నన్ను కాస్త ట్రయ్ చేసుకోనీయ్..." అంటూ గభాల్న వాటేసుకున్నాడు.

"ఛీ... సిగ్గులేకపోతేసరి మాట్లాడ్డానికి... అంటూ బుంగమూతి పెట్టుకుని భర్తకౌగిలిలో గువ్వలా ఒదిగిపోయింది.

ఇలా నెమరువేసుకుంటున్న ఆమె జ్ఞాపకాలకు కరెంటుపోయి ఫుల్‌స్టాప్ పెట్టించింది. గదినిండా చిక్కటి చీకటి అలుముకుంది. దానికి తోడుగా బయట జోరున వర్షం...! తిన్నగా 'టార్చ్' వేసుకుని 'క్యాండిల్' అంటించుకుని భయం భయంగా ముడుచుకు కూర్చుంది. వర్షం జల్లులు వెంటిలేటర్‌లోంచి గదిలో పడుతున్నాయి. ఆహ్లాద భరితమైన గాలి. ఆ చల్లటి గాలి ఆమె ఒంటినిండా వ్యాపించింది. ఆ చలిలో మనసు మౌనంగా





## చాప్లిన్‌పై చిత్రం

సర్ రిచర్డ్ అటెన్‌బరో 'చార్లీచాప్లిన్'పై ఒక చిత్రం నిర్మిస్తున్నాడు. 'చార్లీ' అన్న పేరుతో నిర్మిస్తున్న ఈ చిత్రంలో రాబర్ట్ డౌని జూనియర్ ప్రధాన పాత్ర పోషిస్తారు. డేవిడ్ రాబిన్‌సన్ రాసిన ఆటోబయోగ్రఫీ ఆధారంగా ఈ చిత్రం నిర్మిస్తున్నారు.

విరహవేదన అనుభవిస్తోంది. తనువంతా తన్మయత్వంలో ఆదోలాంటి అనుభూతికి స్వాగతం పలుకుతోంది.

ఆమె అధరాలు చిలిపిగా అదురుతున్నాయి. జఘనాలు ఉచ్ఛ్వాసనిశ్వాసల్లో ఎగిసెగిసి పడుతున్నాయి. ఆమె విపరీతంగా వణికిపోతోంది. అది... చలివణుకు కాదు... వేడి వణుకు అంతకన్నా కాదు. విరహపు వణుకులోకి పరకాయ ప్రవేశం చేసింది.

మనసంతా మత్తుగా రోదిస్తోంది. నరాలు వుండుండి కంపిస్తున్నాయి. ఈ సమయంలో 'విశ్వాస్' వుంటే ఎంత బాగుండేదో...' అని తనలో తానే అనుకుంది.

సరిగ్గా ఈ సమయంలో తలుపు చప్పుడయ్యింది.

విరజ తనువంతా భయంతో స్వేదం అలుముకుంది.

"ఎ...ఎ...ఎవరు...?" భయం భయంగానే అంది.

"హలో మేడమ్. నేను... వంశీని... రూమ్ 'కీ' కోసం...!" అటువైపుగా వంశీ సమాధానం.

తిన్నగా వెళ్ళి డోర్ తెరిచింది.

ఎదురుగా వర్షంలో తడిచి ముద్దలా వంశీ.

"అరెరె... ఏంటి అలా తడిసిపోయారు... లోపలికొచ్చెయ్...!"

"నో... థాంక్స్... రూమ్ 'కీ' యిస్తే...!

"ఏం ఫరవాలేదు వంశీ...' కమాన్... టవల్ యిదిగో...!"

తప్పదన్నట్టుగా గదిలోకి అడుగుపెట్టాడు.

టవల్‌తో జుత్తును, శరీరాన్ని పొడిచేసుకుంటున్నాడు.

క్యాండిల్ వెలుగులో అస్పష్టంగా వంశీ ఆకారం.

పాతిక సంవత్సరాల వయసు.. బ్యాచులర్.. విరజ వాళ్ళయింట్లో రూమ్ అద్దెకు తీసుకుని పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నాడు.

భారీ శరీరం... పైగా ఎక్సర్‌సైజ్ బాడీ... అందమైన ముఖం... యిట్టే ఆకర్షించే కళ్ళు... దట్టమైన గుబురు మీసాలు... ఎప్పుడూ చెక్కుచెదరని స్మైలింగ్... యిన్ని ప్లస్‌పాయింట్స్ వున్న వంశీని చూస్తుంటే విరజకు మతి భ్రంశం చెందుతోంది.

అతను కూడా వర్షంలో తడిసిన కారణంగా చలిలో వణికిపోతున్నాడు. ఆమెలో వున్న వణుకు వంశీ ఆపాదమస్తకం తిలకిస్తుంటే మరింత రెట్టింపయ్యింది.

'కీ' అందిస్తున్నట్టుగా వచ్చి కావాలని 'సోఫా సెట్'కు కాలును అడ్డుపెట్టి పడబోయింది. అంతే అమాంతం అతను అదిమి పట్టుకున్నాడు.

అతని కౌగిలిలోని వేడిదనానికి ఆమె తనువు నిండా విద్యుత్ వ్యాపించినట్టుగా అయింది. వంశీ తనేం చేస్తున్నాడో తనకే తెలియని అయోమయ స్థితి.

తిన్నగా యిద్దరూ బెడ్‌వైపు కదిలారు. లతలా అల్లుకుపోయింది అతడిని.

ఆ గాఢ పరిష్వంగనలో యిరువురూ వింత లోకాల్లో పయనిస్తున్నారు.

వంశీ విరజను పూర్తిగా ఆక్రమించుకున్నాడు. పెదాలు పెదాలు వూసులాడుకుంటున్నాయి. ఆదుర్దాలో ఆమె అధరాలు వణుకుతున్నాయి. ఆమె పరువాల పొంగు అతని చేతుల్లో కసిగా నలిగిపోతున్నాయి. అంతకుమించి యిరువురూ కోర్కెలతో పెచ్చేగిపోతున్నారు. ఆమెను పూర్తిగా నగ్నత్వంలో తీసుకెళ్ళాడు. పాలరాతిలా మెరిసిపోతోంది. ఆపాదమస్తకం అతను తనివితీరా చుంబించాడు.

అతని జొత్తులోకి వేళ్ళు జొనిపి పారవశ్యంగా కళ్ళు మూసుకుంది. సృష్టికార్యంలో యిరువురూ సుఖపర్వతాల్ని అధిరోహిస్తున్నారు. తిన్నగా పక్కకు కదిలి డ్రస్ సరిచేసుకుని 'కీ' అందుకున్నాడు.

"థాంక్స్" అని చెప్పి బుగ్గన ఓ చిటికెవేసి గది బయటకు అడుగులేస్తున్నాడు అతను. వంశీ వెళ్తున్న వైపే స్థాణువులా చూస్తుండిపోయింది విరజ.

## మినీకథ

## పాపం వెంకటేశం



ప్రొద్దున్నే లేచివెళ్ళి శ్రీధర్‌ను లేపి హోటల్‌కు తీసుకొని వెళ్ళాడు లలిత్. కాని డబ్బులు లేక టిఫెన్ చేయలేదు. తరువాత ఇద్దరు ఏదో మాట్లాడుకొని తమ హాస్టల్ ఫ్రెండ్ వెంకటేష్ దగ్గరకు వెళ్ళి మేము "హోటల్"లో ఒక రూమ్ బుక్ చేసాము. రాత్రి "గోవా" నుండి ఒక ఫిగర్ వచ్చింది. ఆ పాపను కూడా బుక్ చేసాము. నీవు తొందరగా బయలుదేరి వస్తే 9 గంటలకు ఆ అమ్మాయి వస్తుంది. అని తొందర పెట్టారు. వెంకటేష్ ఇలాంటి విషయాలలో చాల ఇన్‌ట్రస్ట్ అందుకని చక్కగా షేవింగ్ చేయించుకొని సెంటు కొట్టి ఇస్త్రీ బట్టలు వేసుకొని ముగ్గురు హోటల్ దగ్గరకు వెళ్ళారు. వాళ్ళు ముందుగా టిఫెన్ చేసి వెళదాము అన్నారు. అందుకు లేటు అవుతుందే అనుకుంటూనే అంగీకరించాడు వెంకటేష్. శ్రీధర్ పూర్తిగా టిఫెన్ చేశాక బిల్లు "పే" చేశాక తాపీగా చెప్పాడు శ్రీధర్. "ఏం ఆశరా అమ్మాయి అనగానే బయలుదేరావు. ఓరి వెధవా ఈ రోజు "ఏప్రిల్ 1" అనేసరికి బుర్రబద్దలైంది వెంకటేష్‌కి.

గ్రంధి మురళి, కొత్రపాడు.